నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12


# నేటి నుంచి నామినేషన్లు

ఈ నెల 10వరకు స్వీకరణ.. 13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ

30న పోలింగ్.. డిసెంబర్ 3న కౌంటింగ్

ఆలేరు, భువనగిరిలో ఆర్వో కేంద్రాలు

పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు




భువనగిరిలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం

రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ ఎన్నికలకు శుక్రవారం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుండగా.. ఆ వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల దరఖాస్తులకు అవకాం ఉంటుంది. రోజూ ఉదయం 11నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అధికారులు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు. 13వ తేదీన స్క్రూటినీ, 15 వరకు ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 30న ఉదయం 7నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ చేపడుతారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. భువనగిరి ఆర్డీఓ కార్యాలయం, ఆలేరు తాసీల్దార్ కార్యాలయాలను రిటర్నింగ్ ఆఫీసులుగా ఏర్పాటు చేసి నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఆర్వో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నదని, నామినేషన్ వేసేందుకు లోపలికి నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

*– భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 2*

3లో..

## నామినేషన్లకు శుభ ఘడియలు

### 7, 8, 9తేదీల్లో ఎక్కువగా దాఖలయ్యే అవకాశం

రామగిరి, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ఈ నెల 10వరకు కొనసాగనుంది. కాగా.. నామినేషన్లు సమర్పించేందుకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకుంటున్నారు. ఈ నెల 4, 7, 8, 9, 10 తేదీల్లో మంచి ఘడియలు ఉన్నట్లు పురోహితులు, సిద్ధాంతులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలమైన తేదీల్లో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యధికంగా ఈ నెల 7, 8, 9తేదీల్లో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

4లో..



# విపక్షం.. గందరగోళం

## అభ్యర్థులను తేల్చుకోలేక సతమతం

- కాంగ్రెస్‌లో మూడు సీట్లపై వీడని పీటముడి
- మరో నాలుగు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు
- ఆరు స్థానాల్లో పోటీకి సిద్ధమవుతున్న సీపీఎం
- నేడు స్పష్టత రానున్న సీపీఐ స్థానాలు
- ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- నేడే ఎన్నికల నోటిఫికేషన్.. ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ

4లో..

అసెంబ్లీ ఎన్నికల పర్వంలో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ కానుండగా.. విపక్షాలు ఇంకా అభ్యర్థులను తేల్చుకోలేక గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నాయి. శుక్రవారం నుంచి ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా.. ఇప్పటికే బీ ఫారాలు అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులంతా ప్రచారంలో దూసుకుపోతూ నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీలు మాత్రం నేటికీ అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులెవరో తేల్చుకోలేక పోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో మూడు స్థానాల్లో అనిశ్చితి కొనసాగుతుండగా.. బీజేపీ గురువారం మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని ఇన్నాళ్లు వేచిచూసిన సీపీఎం.. ఒంటరిగా పోటీకి సిద్ధపడింది. జిల్లాలో మొత్తం ఆరు స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. సీపీఐ విషయంలో కాంగ్రెస్‌తో పొత్తు, పోటీ స్థానాలపై నేడు స్పష్టత రానున్నట్లు తెలిసింది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతుంటే.. విపక్షాల్లో నెలకొన్న గందరగోళంపై ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారితీసింది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)*

# బీఆర్ఎస్‌ది ప్రజారంజక పాలన

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- భారీ మెజారిటీతో గెలుపు ఖాయం
- భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరి మండలంలో ఇంటింటి ప్రచారం



భువనగిరి మండలం బొల్లేపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి బొట్టు పెడుతున్న వృద్ధురాలు

3లో..

# మోసపోతే గోస పడుతం



మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి

అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా మరోసారి అవకాశం ఇవ్వండి

- దేశం గర్వపడేలా తెలంగాణ ప్రగతి
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే చీకటి రాజ్యమే
- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- మోటకొండూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

2లో..